# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.25.01.2025.

**76 వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భముగా ట్రాఫిక్ ఏర్పాట్లు**

ది:26-01-2025న ఉదయం 8.30 గంటల నుండి 10.40 గంటల వరకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం విజయవాడలో జరుగు 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు, ఇతర ముఖ్య అతిధులు వచ్చు సందర్భముగా ఈ క్రింది పేర్కొనబడిన ముఖ్య కూడళ్లలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండు నిమిత్తం 26.01.2025 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ ను వివిధ మార్గాలలో ప్రజల సౌకర్యార్ధం దారి మళ్ళించడం జరుగుతుంది. కావున ప్రజలందరు సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

**ప్రజలకు సూచనలు:**

1. ఉదయం 7 గంటల నుండి కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్ళు అన్నీ వాహనములను ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్ , దీప్తి సెంటర్ చుట్టుగుంట , పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.

   ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి బందర్ లాకులు, రాఘవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్ ,నేతాజీ బ్రిడ్జ్, గీతానగర్, స్క్యూ బ్రిడ్జ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు పంపబడును.

2. బెంజ్ సర్కిల్ వైపునుండి బందర్ రోడ్ లోనికి వచ్చు వాహనములను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం – స్క్యూ బ్రిడ్జ్- నేతాజీ బ్రిడ్జ్- బస్టాండ్ వైపుకి మళ్ళించడం జరుగుతుంది.

3. రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఎ. జంక్షన్ మరియు శిఖామణి సెంటర్ నుండి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనములు అనుమతించబడవు.

4. బెంజ్ సర్కిల్ నుండి డి.సి.పి. బంగ్లా కూడలి వరకు( యం.జి. రోడ్ నందు ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతింపబడును.

**ఆర్.టి.సి. సిటీ బస్సులు మళ్లింపుల మార్గము:**

1. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆర్.టి.సి "వై" జంక్షను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు ఆర్.టి.సి బస్సులు అనుమతించబడవు.

2. ఆర్.టి.సి. "వై" జంక్షను నుండి బందరు రోడ్డు మరియు రూట్ .నెం.5 లో వెళ్ళు ఆర్టిసి సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడనుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లవలయును.

**ఆహ్వానితులకు ప్రత్యేక సూచనలు "AA, A1, A2, B1, B2"పాస్ కలిగిన ఆహ్వానితుల సౌకర్యార్థం, వారి వాహనములు ఇందిరా గాంధీ స్టేడియంకు వచ్చు మార్గములు, ప్రవేశించవలసిన ద్వారములు మరియు పార్కింగ్ ప్రదేశములు ఈ క్రింది విదముగా కల్పించడమైనది.**

1. ''AA పాస్''కలిగిన వారు గేట్ నం. 3 (బందర్ రోడ్డు ) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయవలెను.

2. A1 "పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ధ ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ నందు పార్కింగ్ చేయవలెను.

3. B1 పాస్ కలిగిన మరియు పురస్కార గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు " పాస్ కలిగిన వారు గేట్ నం. 6 ద్వారా ప్రవేశించి అచ్చట ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టేడియం కు ఎదురుగా వున్న అర్మేడ్ రిజర్వు గ్రౌండ్ నందు పార్క్ చేయవలెను.

4. AIS అధికారులు మరియు మీడియా ప్రతినిధులు (వీరు తప్పనిసరిగా ఫోటో ఆక్రీడేషన్ కార్డు కానీ ఫోటో ఐ.డి.కలిగిన కార్డ్ కానీ ధరించవలసినదిగా విజ్ఞప్తి. గేట్ నెం.2 ద్వారా స్టేడియం లోపలికి అనుమతించబడును.

5. సాధారణ ప్రజలు మరియు స్కూల్ /కాలేజి విద్యార్ధులు గేటు నెంబర్ 5, 6 ద్వార లోపలికి ప్రవేశించ వలెను.

6. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 7:45 నిముషాల లోపు స్టేడియం లోనికి చేరుకోనవలెను.

స్కూల్ /కాలేజి విద్యార్ధులు వచ్చు బస్సులకు మార్గము :

విజయవాడ, నున్న, సింగ్ నగర్ , సత్యనారాయణపురం , మాచవరం వైపు నుండి వచ్చు బస్సులు ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షను (దీప్తి జంక్షన్ ) నుండి పుష్ప హొటల్ రెడ్ సర్కిల్ వరకు వచ్చి బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్ నందు గాని సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ నందు పార్క్ చేయవలయును.

విజయవాడ పటమట వైపు నుండి వచ్చు బస్సులు బెంజ్ సర్కిలు వచ్చి, బందరు రోడ్డు మీదుగా వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ విద్యార్థులను దింపి బస్సులను బందర్ రోడ్డులో, పి.వి.పి దగ్గర ఎడమవైపు తిరిగి ఆర్. ఆర్ దర్బార్ వద్ద కుడి వైపు తిరిగి సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ నందు పార్క్ చేయవలయును.

**గణతంత్ర దినోత్సవం కార్యక్రమమునకు వచ్చు వాహనములు పాఠశాల/ కాలేజ్ విద్యార్ధుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన పార్కింగ్ వివరములు.**

1.సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ పార్కింగ్

2.బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్ పార్కింగ్

* * *